నమస్తే తెలంగాణ నిపుణ Guide to Excellence
06.
www.nipuna.ntnews.com,
www.facebook.com/ntnipuna
nipuna
Every Wednesday Free Supplement
24 జనవరి 2024
పేజీలు 8

**గిన్నిస్ రికార్డు**

పిల్లలకు కథలు చెప్పడంలో భారతీయ తల్లిదండ్రులు చైనాను వెనక్కు నెట్టి గిన్నిస్ రికార్డు సృష్టించారు. పుణెలో డిసెంబర్ 14న నిర్వహించిన ఈ కార్యక్రమంలో 3,250 మంది తల్లిదండ్రులు, వారి పిల్లలు పాల్గొన్నారు. నేషనల్ బుక్ ట్రస్ట్ (ఎన్‌బీటీ) నిర్వహించిన తల్లిదండ్రులు తమ పిల్లలకు నాలుగు నిమిషాలు కథలను చదివి, వినిపించే ఈ కార్యక్రమంలో 3,250 మంది పాల్గొనగా 2,066 మంది విజయవంతంగా ఈ లక్ష్యాన్ని పూర్తి చేశారు.

# దేశంలో మానవ అక్రమ రవాణాపై అధ్యయనం చేసిన కమిటీ?

**1. యూరోపియన్ పోలీస్ ఆఫీస్ (యూరో పోల్) నిర్వచనం ప్రకారం మహిళలను లైంగిక వ్యాపారంలోకి బలవంతంగా ప్రవేశ పెట్టడాన్ని ఏమని పేర్కొంటారు?**
1) మహిళలపై హింస
2) మహిళలపై లైంగిక హింస
3) మానవ అక్రమ రవాణా
4) మానవ అక్రమ దోపిడీ హింస

**2. స్టేట్‌మెంట్స్**
ఎ. క్రీ.శ. 15వ శతాబ్దం నుంచి 18వ శతాబ్దం వరకు జరిగిన బానిస వ్యాపారంలో 13 మిలియన్ల మంది ఆఫ్రికా నుంచి అమెరికా యూరప్‌లకు బానిసలుగా అమ్ముడుపోయారు
బి. బ్రిటన్ పార్లమెంటు మానవ అక్రమ రవాణాను 1807లో నిషేధించడంతో పాటు 1833లో బానిస వ్యవస్థను నిషేధిస్తూ ప్రత్యేక చట్టాన్ని రూపొందించింది
సి. నానాజాతి సమితి 1926 జెనీవా సదస్సులో మానవ అక్రమ రవాణా నిషేధంపై ఒడంబడికను రూపొందించింది
డి. ఐక్యరాజ్యసమితి 1956లో మానవ అక్రమ రవాణాపై నిర్వహించిన సదస్సులో సభ్యదేశాలు మానవ అక్రమ రవాణాను నిషేధించాలని తీర్మానించాయి
**సరైన సమాధానాన్ని గుర్తించండి?**
1) ఎ, బి, సి 2) ఎ, సి
3) ఎ, బి, సి 4) ఎ, బి, సి, డి

**3. ప్రపంచంలో బానిస వ్యాపారాన్ని నిషేధించిన మొదటి దేశం డెన్మార్క్ కాగా రెండో దేశం?**
1) స్వీడన్ 2) ఐస్‌లాండ్
3) నార్వే 4) ఆస్ట్రేలియా

**4. ఐపీసీ సెక్షన్లు, అంశాలను జతపర్చండి.**

| | |
|---|---|
| ఎ. ఐపీసీ 366(బి) | 1. వేశ్యా వృత్తి కోసం మైనర్ బాలికలను కొనడం నిషేధం |
| బి. ఐపీసీ 367 | 2. వేశ్యా వృత్తి కోసం మైనర్ బాలికలను అమ్మడం నిషేధం |
| సి. ఐపీసీ 372 | 3. మహిళలు, బాలికల అక్రమ రవాణా నిషేధం |
| డి. ఐపీసీ 373 | 4. బానిసత్వం, అస్వాభావిక లైంగిక తృప్తి కోసం మహిళలను కిడ్నాప్ చేయడం నిషేధం |

1) ఎ-1, బి-2, సి-3, డి-4 2) ఎ-4, బి-3, సి-2, డి-1
3) ఎ-2, బి-4, సి-1, డి-3 4) ఎ-3, బి-4, సి-2, డి-1

**5. స్టేట్‌మెంట్స్**
ఎ. ప్రపంచ వ్యాప్తంగా జరుగుతున్న అక్రమ వ్యాపారాల్లో మాదక ద్రవ్యాల అక్రమ వ్యాపారం మొదటిది కాగా, ఆయుధాల అక్రమ రవాణా రెండోది, మానవ అక్రమ రవాణా మూడోది
బి. బ్రిటిష్ వలస పాలన కాలంలో దేశంలో మానవ అక్రమ రవాణా, బానిస వ్యాపారాన్ని నిషేధిస్తూ 1843లో ఇండియన్ స్లేవరీ యాక్ట్‌ను రూపొందించారు
సి. మానవ అక్రమ రవాణాను నిషేధిస్తూ కేంద్ర ప్రభుత్వం 1966లో మానవ అక్రమ రవాణా నిషేధ చట్టాన్ని రూపొందించింది
**సరైన సమాధానాన్ని గుర్తించండి?**
1) ఎ 2) బి
3) ఎ, సి 4) ఎ, బి, సి

**6. ఐక్యరాజ్యసమితి 2013లో రూపొందించిన తీర్మానం ప్రకారం మానవ అక్రమ రవాణా అంతర్జాతీయ దినోత్సవం ఎప్పుడు నిర్వహిస్తున్నారు?**
1) జూన్ 30 2) జూలై 30
3) ఆగస్టు 30 4) సెప్టెంబర్ 30

**7. మానవ అక్రమ రవాణాను అరికట్టే లక్ష్యంతో ఐక్యరాజ్య సమితి జనరల్ అసెంబ్లీ 2010లో రూపొందించిన కార్యాచరణ ప్రణాళిక?**
1) హ్యూమన్ ట్రాఫికింగ్ కంబాట్ యాక్షన్ గ్లోబల్ ప్లాన్
2) హ్యూమన్ ట్రాఫికింగ్ ఎరాడికేషన్ ఇన్నోవేటివ్ ప్లాన్
3) హ్యూమన్ ట్రాఫికింగ్ కంబాట్ ప్లాన్
4) హ్యూమన్ ట్రాఫికింగ్ మేనేజ్‌మెంట్ ప్లాన్

**8. దేశంలో జరుగుతున్న మానవ అక్రమ రవాణాలో దాదాపు 38 శాతం ఏ రకమైన నేర పూరిత చర్యలకు పాల్పడుతున్నారు?**
1) వెట్టిచాకిరీ 2) లైంగిక వ్యాపారం
3) బాలకార్మిక వ్యవస్థ
4) ఆర్థిక దోపిడీ

**9. దేశంలో మానవ అక్రమ రవాణాను పూర్తి స్థాయిలో నియంత్రించాలని ఎవరి ఆధ్వర్యంలోని సుప్రీంకోర్టు త్రిసభ్య ధర్మాసనం కేంద్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది?**
1) జస్టిస్ అనిల్ ఆర్ దవే
2) జస్టిస్ చంద్రచూడ్
3) జస్టిస్ శ్రీపతి రవీంద్రభట్
4) జస్టిస్ సూర్యకాంత్

**10. దర్పన్ యాప్‌నకు సంబంధించి సరైనవి?**
1) యూరోపియన్ యూనియన్ రూపొందించిన ప్రపంచ వ్యాప్తంగా బాలకార్మిక వ్యవస్థ నిర్మూలన లక్ష్యంగా రూపొందించిన యాప్
2) సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు భారత ప్రభుత్వం మానవ అక్రమ రవాణా నిర్మూలన లక్ష్యంగా రూపొందించిన యాప్
3) అక్రమ రవాణాకు గురైన వ్యక్తులను గుర్తించడానికి తెలంగాణ రాష్ట్ర పోలీస్ శాఖ ఆపరేషన్ ముస్కాన్‌లో భాగంగా రూపొందించిన యాప్
4) అక్రమ రవాణాకు గురైన మహిళలను రక్షించే లక్ష్యంతో ఢిల్లీ పోలీసులు ఆపరేషన్ మిలన్‌లో భాగంగా రూపొందించిన యాప్

**11. దేశంలో మానవ అక్రమ రవాణాపై అధ్యయనం చేసిన కమిటీ?**
1) జస్టిస్ నారీమన్ కమిటీ
2) జస్టిస్ వర్మ కమిటీ
3) జస్టిస్ చంద్రచూడ్ కమిటీ
4) జస్టిస్ మలిమత్ కమిటీ

**12. మానవ అక్రమ రవాణా నిషేధం, సంవత్సరాలను జతపర్చండి.**

| | |
|---|---|
| ఎ. అమెరికా | 1. 1926 |
| బి. బ్రెజిల్ | 2. 2012 |
| సి. నానాజాతి సమితి | 3. 1965 |
| డి. సార్క్ | 4. 1988 |

1) ఎ-1, బి-4, సి-2, డి-3
2) ఎ-3, బి-4, సి-1, డి-2
3) ఎ-4, బి-2, సి-3, డి-1
4) ఎ-2, బి-1, సి-4, డి-3

**13. దేశంలో మానవ అక్రమ రవాణాకు గురైన మహిళలను, బాలలను రక్షించి, వారికి పునరావాసాన్ని కల్పించే లక్ష్యంతో 2007లో కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిన పథకం?**
1) స్వధార్
2) ఆపరేషన్ ముస్కాన్
3) ఆపరేషన్ హ్యూమన్ ట్రాఫికింగ్
4) ఉజ్వల



**14. మానవ అక్రమ రవాణాకు వ్యతిరేకంగా హైదరాబాద్ కేంద్రంగా పోరాడుతున్న స్వచ్ఛంద సంస్థ?**
1) ఉజ్వల 2) ప్రజ్వల
3) మహోజ్వల 4) పరిణతి

**15. కేంద్ర ప్రభుత్వం రూపొందించిన మానవ అక్రమ రవాణా (నిరోధక) చట్టం- 1956 రూపకల్పనకు ఆధారం?**
1) 1950లో రూపొందించిన ఇంటర్నేషనల్ కన్వెన్షన్ ఆన్ సప్రెషన్ ఆఫ్ ఇమ్మోరల్ ట్రాఫిక్ అండ్ ఎక్స్‌ప్లాయిటేషన్ ఆఫ్ ప్రాస్టిట్యూషన్ ఆఫ్ అదర్స్
2) 1952లో రూపొందించిన ఇంటర్నేషనల్ కన్వెన్షన్ ఆన్ హ్యూమన్ ట్రాఫికింగ్
3) 1954లో రూపొందించిన ఇంటర్నేషనల్ కన్వెన్షన్ ఆన్ సప్రెషన్ ఆఫ్ హ్యూమన్ ట్రాఫికింగ్
4) 1955లో రూపొందించిన ఇంటర్నేషనల్ కన్వెన్షన్ ఆన్ బాండెడ్ లేబర్ అండ్ హ్యూమన్ ట్రాఫికింగ్

**16. స్టేట్‌మెంట్స్**
ఎ. అంతర్జాతీయ వికలాంగుల సంవత్సరం-1981
బి. అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవం- డిసెంబర్ 3
సి. వికలాంగుల జాతీయ విధానం-2003 & 2016
**సరైన సమాధానాన్ని గుర్తించండి?**
1) ఎ 2) బి
3) ఎ, బి 4) ఎ, బి, సి

**17. విశేష్ ఉద్యామి మిత్రా పథకం ఉద్దేశం?**
1) దివ్యాంగులకు చెందిన ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు ఆర్థిక సహాయాన్ని అందించడం
2) దివ్యాంగులకు చెందిన మహిళలకు ఆర్థిక సాయాన్ని అందించడం
3) దివ్యాంగ బాలలకు అవసరమైన పరికరాలను అందించడం
4) దివ్యాంగ వృద్ధులకు ఆశ్రయం కల్పించడం

**18. దేశంలో వికలాంగుల జనాభాను ఎక్కువగా కలిగి ఉన్న రాష్ట్రం?**
1) మహారాష్ట్ర 2) మధ్యప్రదేశ్
3) ఉత్తరప్రదేశ్ 4) హిమాచల్ ప్రదేశ్

**19. 1997లో ఏర్పాటు చేసిన జాతీయ వికలాంగుల ఆర్థికాభివృద్ధి కార్పొరేషన్ వికలాంగ నిరుద్యోగులకు తక్కువ వడ్డీకి ఎంత మొత్తంలో రుణాలను అందజేస్తుంది?**
1) రూ.15 లక్షలు
2) రూ.20 లక్షలు
3) రూ.25 లక్షలు
4) రూ.30 లక్షలు

**20. స్టేట్‌మెంట్స్**
ఎ. 2014లో ప్రారంభించిన బ్రెయిలీ ప్రెస్ పథకం ప్రధాన ఉద్దేశం సాధారణ విద్యార్థులతో సమానంగా విద్యను అందించేలా కంటిచూపు, వినికిడి సమస్య గల విద్యార్థులకు విద్యాపరమైన సాయం, సహాయక పరికరాలను అందించడం
బి. 2015లో ప్రారంభించిన సుగమ్య భారత్ అభియాన్ ప్రధాన ఉద్దేశం వికలాంగ విద్యార్థులకు కంప్యూటర్ పరిజ్ఞానాన్ని పూర్తి స్థాయిలో అందించడం
**సరైన సమాధానాన్ని గుర్తించండి?**
1) ఎ సరైనది, బి తప్పు
2) ఎ తప్పు, బి సరైనది
3) ఎ, బి రెండూ సరైనవి
4) ఎ, బి రెండూ తప్పు

**21. ఏ పంచవర్ష ప్రణాళికలో వైకల్య ధ్రువీకరణ పత్రాన్ని కలిగిన వికలాంగులకు ప్రైవేటు రంగంలో సంవత్సరానికి ఒక లక్ష ఉద్యోగాలను కల్పించాలని లక్ష్యంగా ఎంచుకున్నారు?**
1) 9వ ప్రణాళిక 2) 10వ ప్రణాళిక
3) 11వ ప్రణాళిక 4) 12వ ప్రణాళిక

**22. ఇందిరాగాంధీ జాతీయ వికలాంగుల పింఛను పథకం ద్వారా ఆర్థిక ప్రయోజనం పొందడానికి అర్హత కాని అంశం?**
1) 18 సంవత్సరాల వయస్సు దాటి ఉండాలి
2) వైకల్యం 80 శాతానికి మించి ఉండాలి
3) పేదరిక రేఖకు దిగువన ఉండాలి
4) కుటుంబంపై ఆధారపడి జీవిస్తుండాలి

**23. స్టేట్‌మెంట్స్**
ఎ. 2017లో ప్రారంభించిన దివ్యాంగ సారథి యాప్ లక్ష్యం మానసిక వికలాంగులకు చేయూతనివ్వడం
బి. అనుప్రయాస్ అనే స్వచ్ఛంద సంస్థ వృద్ధుల సంరక్షణ కోసం కృషి చేస్తున్నది
**సరైన సమాధానాన్ని గుర్తించండి?**
1) ఎ సరైనది, బి తప్పు
2) ఎ తప్పు, బి సరైనది
3) ఎ, బి రెండూ సరైనవి
4) ఎ, బి రెండూ తప్పు

**24. స్టేట్‌మెంట్స్**
ఎ. ప్రపంచ ఆటిజమ్ అవగాహన దినోత్సవం-ఏప్రిల్ 2
బి. వికలాంగుల జాతీయ విధానం 2016 ప్రకారం వైకల్యం పరిధిలోని అంశాలు-25
**సరైన సమాధానాన్ని గుర్తించండి?**
1) ఎ సరైనది, బి తప్పు
2) ఎ తప్పు, బి సరైనది
3) ఎ, బి రెండూ సరైనవి
4) ఎ, బి రెండూ తప్పు

**25. వికలాంగులకు రిజర్వేషన్ కల్పించే సందర్భంలో రిజర్వేషన్ 50 శాతం మించరాదన్న సూత్రం వర్తించదని తీర్పునిచ్చిన సుప్రీంకోర్టు జడ్జి?**
1) జస్టిస్ సదాశివం 2) జస్టిస్ అనిల్ దవే
3) జస్టిస్ మల్హోత్ర 4) జస్టిస్ రుక్మిణి

**26. 2020లో కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిన దివ్యాంగుల సాధికారత కోసం జాతీయ కేంద్రం ప్రధాన ఉద్దేశం?**
1) విధి నిర్వహణలో ప్రాణాంతక గాయాలతో బాధపడుతున్న సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్ జవాన్లకు తిరిగి నైపుణ్యం, పునరావాసం కల్పించడం
2) వికలాంగ వృద్ధులకు అన్ని రకాల సహాయ సహకారాలను అందించడం
3) వికలాంగ మహిళలకు నైపుణ్య శిక్షణ అందించడం
4) వికలాంగ బాలలు అన్ని రకాలుగా మిగతా సాధారణ బాలలతో సమానంగా చదువుకునేందుకు అన్ని రకాల మౌలిక సదుపాయాలను కల్పించడం

**27. నేషనల్ అట్లాస్ అండ్ థీమాటిక్ మ్యాపింగ్ ఆర్గనైజేషన్ రూపొందించిన బ్రెయిలీ అట్లాస్ ఉద్దేశం?**
1) దివ్యాంగులు తమ స్పర్శ ద్వారా ప్రపంచ పటాన్ని తెలుసుకోవచ్చు
2) దివ్యాంగులు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని సులభంగా పొందొచ్చు
3) దివ్యాంగులు తమ స్వశక్తిపై ఆధారపడి నూతన సాంకేతిక అన్వేషణలను సాధించవచ్చు
4) దివ్యాంగులు తమ శక్తి సామర్థ్యాలను పెంపొందింపజేసుకోవడానికి అవసరమైన నైతిక మద్దతు అందించడం

**28. కన్వెన్షన్ ఆన్ ది రైట్స్ ఆఫ్ పర్సన్స్ విత్ డిజెబిలిటీస్‌ను రూపొందించిన సంవత్సరం?**
1) 2006 2) 2007
3) 2008 4) 2009

**29. జిల్లా మానసిక ఆరోగ్య కార్యక్రమాన్ని ప్రారంభించిన సంవత్సరం?**
1) 1994 2) 1995
3) 1996 4) 1997

**30. ఏ పంచవర్ష ప్రణాళిక కాలంలో జిల్లా వికలాంగుల పునరావాస కేంద్రాల పథకాన్ని ప్రారంభించారు?**
1) 8వ ప్రణాళిక 2) 9వ ప్రణాళిక
3) 10వ ప్రణాళిక 4) 11వ ప్రణాళిక

**31. తెలంగాణ వికలాంగుల సహకార కార్పొరేషన్‌ను స్థాపించిన సంవత్సరం?**
1) 2014 2) 2015
3) 2016 4) 2017

**32. ఆసియా, పసిఫిక్ దేశాలు వికలాంగుల దశాబ్దంగా ప్రకటించిన కాలం?**
1) 1993-2002
2) 2003-2012
3) 2012-2021
4) 2021-2030

**సమాధానాలు**

| | | | |
|---|---|---|---|
| 1-3, | 2-4, | 3-3, | 4-4, |
| 5-2, | 6-2, | 7-1, | 8-2, |
| 9-1, | 10-3, | 11-2, | 12-2, |
| 13-4, | 14-2, | 15-1, | 16-4, |
| 17-1, | 18-1, | 19-3, | 20-1, |
| 21-4, | 22-4, | 23-4, | 24-1, |
| 25-1, | 26-1, | 27-1, | 28-1, |
| 29-3, | 30-2, | 31-1, | 32-1. |

**నూతనకంటి వెంకట్**
పోటీ పరీక్షల నిపుణులు
ఆర్గనైజింగ్ సెక్రటరీ
గ్రూప్-1 అధికారుల సంఘం
9849186827